విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

శుక్రవారం 22, మార్చి - 2024 4 పేజీలు

మద్యం గోడౌన్‌ను తనిఖీ చేసిన కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం మద్యం గోడౌన్, తయారీ కేంద్రాన్ని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హరి నారాయణన్ తనిఖీ చేశారు నెల్లూరు రూరల్,మండలపరిధిలోనిదేవరపాలెం వద్ద గల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ మద్యం గోడౌన్ ను కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గోడౌన్ లోని రోజువారీ మద్యం ఓపెనింగ్ స్టాక్, క్లోజింగ్ స్టాక్ వివరాలను ఎక్సైజ్ సూపరింటెండెంట్,డిపో మేనేజర్ నాగ మల్లేశ్వరరెడ్డిని అడిగి తెలుసు కున్నారు వాహనాల రాకపోకల నమోదు రిజిస్టర్‌ను పరిశీలించారు. గోడౌన్లో మద్యం నిల్వలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టాక్ తరలింపు, నిల్వ చేయడంలో ప్రభుత్వ నిబంధనలు తప్పని సరిగా పాటించాలని సూచించారు. అనంతరం కలెక్టర్ సర్వేపల్లిలోని ఎస్ఎన్ జే డిస్టిలరీ మద్యం తయారీ కేంద్రాన్ని పరిశీలించి, పలు రికార్డులను తనిఖీ చేశారు. కలెక్టర్ వెంట ఎక్సైజ్సూపరింటెండెంట్ నాగ మల్లేశ్వర రెడ్డి, సిఐలు శీను బాబు, రేఖ,గౌరీ, ఎస్సై పివి శేషయ్య, అసిస్టెంట్ మేనేజర్ విజయ్‌కుమార్ ఉన్నారు.

ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

జిల్లా కలెక్టర్ హరి నారాయణన్ హెచ్చరిక

విశాలాంధ్ర-నెల్లూరు టౌన్ : ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘించే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ హరి నారాయణన్ హెచ్చరించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్‌లో ఎన్నికల నోడల్ అధికారులతో ఎన్నికల నిర్వహణ సంసిద్ధతపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వాలంటీర్లు గాని, ప్రభుత్వ ఉద్యోగులు గాని ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించి రాజకీయ పార్టీలతో ప్రచా రంలో పాల్గొంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించిన కొంతమందిపై ఇప్పటికే చర్యలు తీసుకున్నామని తెలిపారు రాజకీయ పార్టీలు సభలు సమావేశాలు, వాహనాల ర్యాలీలకు ముందుగా అనుమతి తీసుకోవాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే వాహనాలను సీజ్ చేస్తామని పేర్కొన్నారు. ఎన్నికల విధులకు కేటాయించబడిన సిబ్బంది శిక్షణ కార్యక్రమాలకు తప్పని సరిగా హాజరు కావాలని అన్నారు. శిక్షణ కార్యక్రమాలకు హాజరు గాని సిబ్బందికి షోకాజ్ నోటీస్ జారీ చేయడంతో పాటు ఎఫ్ఐఆర్ కూడా నమోదు చేస్తామని హెచ్చరించారు. ఓటింగ్ శాతం పెంచేందుకు, ఓటు హక్కు వినియోగించుకునే విధంగా స్వీప్ కార్యక్రమాల ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని, ఎక్కువమంది ఓటు హక్కు వినియోగించుకునే విధంగా చర్యలు తీసుకోవా లని సూచించారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యో గులకు శిక్షణ తో పాటు పోస్టల్ బ్యాలెట్ ను సక్రమంగా వినియోగించుకునే విధంగా శిక్షణ ఇవ్వాలని సూచిం చారు. ఎన్నికల కోసం వినియోగించే అధికారుల బృం దాలను మరింత బలోపేతం చేయాలని నోడల్ అధి కారులకు సూచించారు.

అవినీతి,వివాద రహిత కోవూరును నిర్మించుకుందాం

కోవూరు ఆత్మీయ సమావేశంలో ఎంపీ అభ్యర్థి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి ప్రశాంతి వక్కాణింపు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు :అవినీతిరహిత,వివాద రహిత కోవూరునియోజకవర్గాన్ని నిర్మించుకుందామని ఎంపీ అభ్యర్థివేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థివేమిరెడ్డి ప్రశాంతి వక్కాణించారు. టీడీపీ ఆధ్వర్యంలో కోవూరు నియోజకవర్గం నార్తురాజు పాలెంలో ఆత్మీయ సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సమావేశంలో నాయకులు, కార్యకర్తల సందడితో పీఎస్ఆర్ కల్యాణ మండపం కోలాహలంగా మారింది. కోవూరు టీడీపీ ఇన్చార్జి, పార్టీ జాతీయ అధికార ప్రతినిధి పోలంరెడ్డి దినేష్ రెడ్డి ఆధ్వర్యంలో, మాజీ ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి అధ్యక్షతన ఎంపీ అభ్యర్థివేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థివేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పరిచయ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి దంపతులకు నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. ఈసందర్భంగా కోవూరు నియోజకవర్గ ప్రచారానికి సంబంధించి ఎన్నికల ప్రచార కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి పోలంరెడ్డి దినేష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. కోవూరు ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం కల్పించిన టీడీపీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ ఎన్నికల్లో పోలంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, దినేష్‌రెడ్డి సహకారంతో ముందుకెళతామన్నారు. తాము అందుబాటులో ఉండమన్న ఒక అపోహ నాయకులు, కార్యకర్తల్లో ఉందని, అలాంటి అపోహలు పెట్టుకోవద్దన్నారు. తాను ప్రతి నాయకుడికి, కార్యకర్తకు అందుబాటులో ఉంటానని స్పష్టం చేశారు. పోలంరెడ్డి కుటుంబం నుంచి ఎలాంటి మద్దతు ఉంటుందో, అదే విధంగా మా నుంచి కూడా సహకారం ఉంటుందని వెల్లడించారు. గత ఐదేళ్లుగా అనేక ఇబ్బందులు పడ్డ ప్రతి ఒక్కరినీ ఆదుకుంటామని, ఎవరికీ అన్యాయం జరగదని పేర్కొన్నారు. కోవూరు టీడీపీ-జనసేన-బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థిగా తాను, ఎంపీ అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మీ ముందుకు వస్తున్నామని, మీ కుటుంబ సభ్యులుగా భావించి సైకిల్ గుర్తుపైఓట్లువేసిగెలిపించాలని అభ్యర్థించారు. అవినీతిరహిత,వివాద రహిత కోవూరునియోజకవర్గాన్ని నిర్మించుకుందామని స్పష్టంచేశారు. వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ ఈఆత్మీయ సమావేశానికివచ్చినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. దినేష్ రెడ్డికి మీరు ఏవిధంగా అయితే

2

ఆధారాలతో సహా పట్టించినా చర్యలు శూన్యం

అధికారుల నిర్లక్ష్యం తగదు : మాజీ మంత్రి సోమిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నెల్లూరు జిల్లాలో యథేచ్ఛగా అక్రమ మైనింగ్ వేల కోట్ల విలువైన క్వార్జ్, ఇసుక, గ్రావెల్ దోపిడీ జరుగుతోంది ప్రజల సొత్తును ఇష్టారాజ్యంగా దోచేస్తున్న మంత్రి కాకాణి, వైసీపీ ప్రజాప్రతినిధులతో కలెక్టర్, ఎస్పీ మంత్రి, రెవెన్యూ,మైనింగ్ అధికారులు, పోలీసులు కుమ్మక్కు కావడం సిగ్గుచేటని మాజీ మంత్రి చంద్రమోహన్ రెడ్డి ఆరోపించారు. నెల్లూరులోని తెలుగు దేశంపార్టీ కార్యాలయంలో గురువారం పొలిట్ బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ అక్రమ మైనింగ్ కు మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి సొంత మండలమైన పొదలకూరు అడ్డాగా మారిందన్నారు. విరువూరు ఇసుక రీచ్, వరదాపురం మైన్, మరుపూరుతో పాటుమొగళ్లూరు రెవెన్యూ భూముల్లో మైనింగ్ ద్వారా వేల కోట్లు దోచేశారు వరదాపురంలో జరుగుతున్న అక్రమ మైనింగ్‌పై గత ఏడాది డిసెంబర్ 2న నేను పోరాటంచేపట్టాను. ఈరోజుకీ ఎవరిపె కేసుపెట్టలేదన్నారు. పూచికపుల్లంత రికవరీజరగలేదు. మైన్ ప్రాంతంలో వెలుగుజూసిన ప్రమాదకరమైన పేలుడు పదార్థాలకు సంబంధించి చర్యలు లేవు. వీటికి సంబధించి కలెక్టర్ దగ్గర సమాధానమే లేదు మేంసత్యాగ్రహాలు చేసినానిరసనలు తెలిపినామంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న మైనింగ్ నుఆపలేమని జిల్లా అధికారులు చేతులెత్తేశారు. కలెక్టర్,ఎస్పీతో పాటుఅన్ని స్థాయిల్లోనిఅధికారులుతాముజీతాలు తీసుకుంటాం, మంత్రి కాకాణికి, వైసీపీఎమ్మెల్యేలకు వ్యతిరేకంగా చర్యలు తీసుకునేదమ్ము తమకులేదనిరుజువు చేశారు కేంద్ర ప్రభుత్వానికి మేము ఫిర్యాదు చేసిన తర్వాత కేంద్ర అధికారుల జోక్యం చేసుకోవడంతో వరదాపురంలో తవ్వకాలు ఆపారు. ఆ వెంటనే మొగళ్లూరులోని

2

పోలింగ్ కేంద్రాల్లో మెరుగైన వసతులు కల్పించండి- రిటర్నింగ్ అధికారి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : భారత ఎన్నికల సంఘం, రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఆదేశముల మేరకు, జిల్లా ఎన్నికల అధికారి సూచనల మేరకు నెల్లూరు సిటీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి వికాస్ మర్మత్ నెల్లూరు నగర పాలక సంస్థ సిటీ నియోజక వర్గం 117 పరిధిలోని పోలింగ్ కేంద్రాలను గురు వారం తనిఖీ చేశారు. స్థానిక ముంగమూరు వారి వీధి, గాంధీ నగర్ ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన అనంతరం రిటర్నింగ్ అధికారి మాట్లాడుతూ నియో జకవర్గ పరిధిలో ఏర్పాటుచేసిన అన్ని పోలింగ్ కేం ద్రాలలో మౌలిక సౌకర్యాలను మరోసారి తనిఖీ చేయా లని ఇంజనీరింగు, ఎన్నికల అధికారులకు సూచిం చారు. పాఠశాలలకు సంభందించిన పోలింగ్ కేంద్రా లపేరు బోర్డులు, పోలింగ్ కేంద్రం క్రమ సంఖ్య, ఓటర్లకు బహిరంగంగా కనిపించేలా గోడలపై పెయింటింగ్ చేసి సిద్ధం చేయాలని ఆదేశించారు. అన్ని పోలింగ్ కేంద్రాలలో ప్రస్తుతం ఉన్న ఫర్నిచర్, అవసరమైన ఫర్నిచర్ వివరాలను సమగ్ర నివేదిక ద్వారా తెలియజేయాలని సూచించారు. పోలింగ్ కేంద్రాలవద్ద వయో వృద్ధుల కోసంప్రత్యేక వీల్ చైర్ రాంప్,సిసి కెమెరాలఏర్పాటుచర్యలనువేగవంతం చేయాలని సూచించారు. వేసవివాతావరణానికి అనుకూలంగా పోలింగ్ కేంద్రాల వద్ద షామియానాలు, మంచినీటి వసతి, ఫ్యాన్లు ఏర్పాటు చేయాలనిరిటర్నింగ్అధికారి ఆదేశించారు. ఎన్నికల విధులనుప్రతిఒక్కరూ నిబద్ధతతో నిర్వర్తించాలని, బాధ్యత ఎరిగి ప్రవర్తించాలని సూచించారు. ఎన్నికల కోడ్ నేపథ్యంలో సిబ్బందికి వర్తించే ప్రత్యేక అధికారాలనుసద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సామాన్య ప్రజానీకానికి ఎన్నికల నిబంధనలపై అవగాహన కల్పించి, ఎన్నికలకోడ్అమలులో వారికిఅసౌకర్యం కలగకుండా పర్యవేక్షించాలని రిటర్నింగ్ అధికారి వికాస్ మర్మత్ సూచించారు.

ఉమ్మడి ప్రకాశం జిల్లా సీపీ యువజన అధ్యక్షుడు జనసేనలో చేరిక

విశాలాంధ్ర- లింగ సముద్రం : తెనాలిలో జనసేన కార్యా లయంలో పార్టీ రాజకీయ వ్యవ హా రాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ సమక్షంలో కందుకూరు నియోజకవర్గ జనసేన నాయకులు దేవళ్ళ భాస్కర్ రావ్, ఇనకొల్లు శ్రీనివా సులు, జనసేన టీం ఆద్వర్యంలో కందుకూరు నియోజకవర్గం లింగ సముద్రం మండలం పెదపవని కి చెందిన ఉమ్మడి ప్రకాశం జిల్లా డాక్టర్ వైఎస్ఆర్ సీపీ యువజన సంఘం అధ్యక్షుడు మల్లిశెట్టి మనోహర జనసేన పార్టీ లో చేరారు. ఈసందర్భంగా మల్లిశెట్టి మనోహర్ మాట్లాడుతూ " మాట తప్పను - మడమ తిప్పను అన్న జగన్ మోహన్ రెడ్డి గారు అధికారం లోకి తొలి నాళ్ళలోనే ప్రజా వేదిక కూల్చివేత తో పాలనను తిరోగమన దిశగా కొనసాగించారు. సిపిఎస్ రద్దు సంపూర్ణ మద్యపాన నిషేధం ఏటేటా జాబ్ క్యాలెండర్ పోలవరం ప్రాజెక్టు నిర్మాణం ఇలాంటి అంశాల్లో పూర్తిగా విఫలం చెందిన మాట వాస్తవం. అలాగే నియోజకవర్గంలో నన్ను మనస్ఫూర్తిగా ఆహ్వానించిన కందుకూరు నియో జకవర్గ జనసేన నాయకులు దేవళ్ళ భాస్కర్ రావ్ కి ఇనకొల్లు శ్రీనివాసులు కి జనసేన హోల్ టీం మొత్తానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జనసేన జిల్లా కార్య క్రమాల కార్యదర్శి కొణిదెల శ్రీనివాసులు లింగసముద్రం మండల అధ్యక్షుడు అంగులూరి నరసింహం పట్టణ అధ్యక్షుడు బింకం నాగేంద్ర మండల జనసేన నాయకులు ఉన్నం వెంకటేశ్వరరావు అడపా శ్రీను గుడ్లూరు మండల జనసేన నాయకులు మూలగిరి శ్రీనివాస్ అన్నంగి చలపతి అనిమిశెట్టి మాధవ రావు ఆలా శివ భైరవరపు రాజా కొనికి రాజేష్ మద్దెల సాయి దీపక్ ఉలవపాడు మండల జనసేన నాయకులు షేక్ మహబూబ్ బాషా కేసారపు లక్ష్మణ్ వక్కలగడ్డ మణికంఠ పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అవినీతి,వివాద రహిత కోవూరును నిర్మించుకుందాం

(మొదటి పేజీ తరువాయి)

సహకారంఅందించాలనిఅనుకున్నారో అదే సహకారంమాకుఅందించాలని కోరారు. ఎవరికీ ఎలాంటి అపోహలు వద్దని, ప్రతి ఒక్కరికీ తాము అండగా ఉంటామన్నారు. ఇదే నియోజక వర్గంలోతాను రాజ్యసభ సభ్యుడిగా ఎంపీ నిధులు దాదాపు 3 కోట్ల 26 లక్షలతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. జొన్నవాడ ఆలయంలో చేసిన అభివృద్ధి పనులను ప్రస్తావించారు. ఈ ఎన్నికల్లో కోవూరు ఎమ్మెల్యేగా ప్రశాంతి రెడ్డిని, ఎంపీగా తనను గెలిపించాలని కోరారు.కార్యక్రమంలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ అర్జున్ రెడ్డిమాజీ ఎమ్మెల్సీ బూదాటి రాధయ్య, చెముకుల కృష్ణ చైతన్య యాదవ్ , కేతంరెడ్డివినోద్ రెడ్డి కోడూరు కమలాకర్ రెడ్డి ,పార్టీ మండల నాయకులు,క్లస్టర్ ఇన్‌ఛార్జులు, కార్యకర్తలు,అభిమానులుపాల్గొన్నారు.

ఆధారాలతో సహా పట్టించినా చర్యలు శూన్యం

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వ భూమిలోఅక్రమమైనింగ్మొదలుపెట్టారుమొగళ్లూరులో జరుగుతున్న అక్రమ మైనింగ్ పై ఫిబ్రవరి 12న నెల్లూరు కలెక్టరేట్ స్పందనలో కలెక్టర్ కు ఆధారాలతో సహా ఫిర్యాదు చేశాం. కానీ చర్యలులేవుఎన్నికలకోడ్ వచ్చిన తర్వాత మార్చి18న మొగళ్లూరులో మైనింగ్జరుగుతున్న ప్రాంతాన్ని పరిశీలించాంఉదయం 7.55గంటలకు కూడా మైనింగ్ కొనసాగుతోంది. జీపీఎస్ ఆధారితఫోటోలను కలెక్టర్ కు పంపాంకోడ్ అమలులోకి వచ్చిన తర్వాత పంపిన ఫోటోలు కావడంతో ఒక అధికారిని మైనింగ్ జరిగే ప్రాంతానికి పంపి మమ అనిపించారు మైనింగ్ శాఖ డిప్యూటీ డైరెక్టర్ తన సహాయకుడితో పాటు డ్రైవర్ కలిసి మైన్ను చూసి వెళ్లారు రెవెన్యూ శాఖకు సంబంధించిన భూమిలో వందల కోట్ల విలువైన క్వార్జ్ ను తవ్వేస్తుంటే ఆర్డీఓ, తహసీల్దార్లు స్పందించరంటసామాన్యులపై ప్రతాపం చూపించే పొదలకూరు పోలీసులు ఈ అక్రమ మైనింగ్ దందాను పట్టించుకోరంట ఈసీ(ఎన్విరాన్మెంటల్ క్లియరెన్స్) లేకపోయినా ఐదేళ్లుగా విరువూరు ఇసుక రీచ్ లో తవ్వకాలు ఆపలేదు ఏడాదిగా రాపూరు, సైదాపురం, గూడూరు రూరల్, పొదల కూరు మండలాల్లో పట్టపగలే ప్రజల సొత్తును దోచేస్తుంటే పట్టించుకోని కలెక్టర్నిన్నచర్యలు తీసుకుంటున్నామంటూ ఒక మెసేజ్ ఇచ్చారు.కానీ తీసుకున్న చర్యలు శూన్యంప్రధానంగా సైదాపురంలో ఏడాదిగా యథేచ్ఛగా దోపిడీ జరుగుతుంటేకలెక్టర్,ఎస్పీలకు కనిపించలేదా కాకాణి గోవర్ధన్ రెడ్డి చేస్తున్న అక్రమ మైనింగ్ లో కలెక్టర్, ఎస్పీ భాగాలు పెట్టుకున్నారు. వేల కోట్ల దోపిడీలో భాగస్వాములయ్యారు వాటాలు ఉండటంతోనే చర్యలు తీసుకునే విషయంలో అధికారులు వెనక్కి తగ్గుతున్నారు. అక్రమ దందాలో వాటాలు లేకుంటే ఎందుకు మౌనంగా ఉన్నారు. ఎందుకు చర్యలు తీసుకోలేకపోయారు.అక్రమ మైనింగ్ సమాచారాన్ని పక్కా ఆధారాలతో పట్టిస్తే చర్యలు తీసుకోని అధికారులు ఐఏఎస్, ఐపీఎస్ ఎలా అవుతారుఈ అధికారుల పర్యవేక్షణలోఎన్నికల ప్రక్రియనిష్పక్షపాతంగాజరుగుతుందనే నమ్మకం కూడా లేదు అని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆరోపించారు త్వరలో టీడీపీ అధికారంలోకి రాగానే ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని నియమించి అక్రమాలన్నింటిపై విచారణ జరిపిస్తామని సోమిరెడ్డి అన్నారు.

మైనారిటీల సంక్షేమానికి కృషి చేసిన మహనీయుడు జగన్: బుర్రా

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ :దివంగత మహానేత వైయస్ రాజశేఖరరెడ్డి మైనారిటీల సంక్షేమానికి ఒక్క అడుగు ముందుకు వేస్తే ఆయన కుమారుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి రెండడుగులు ముందుకు వేసి మైనారిటీ వర్గాల సంక్షేమం అభివృద్ధి కోసం శక్తివంచన లేకుండా పని చేస్తున్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రతి సంక్షేమ పథకాలు అర్హులైన మైనారిటీ కుటుంబాలకు అందించడం జరిగింది అని అందుకే మన యోగక్షేమాలకు పాటు పడే జగనన్నను మరలా గెలిపించుకోవాలని అని అన్నారు. జగనన్న మాట విని కందుకూరు నియోజకవర్గం అభ్యర్థిగా పోటీచేస్తున్నాను ఓటు వేసి నన్ను ఆశీర్వదించి అత్యధిక మెజారిటీ అందించాలని కోరుతూ స్థానిక 4వ సచివాలయం పరిధిలో ఉన్న 6వ వార్డు కోటకట్ట రోడ్డు లో బుర్రా మధుసూదన్ యాదవ్ దంపతులు ఇంటి ఇంటికి వెళ్ళి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముస్లిం కమ్యూనిటీలు నాయకులు జామీయా మసీద్ వద్దకు ఎదురేగి బుర్రా దంపతులకు గజమాలతో స్వాగతం పలికారు . ఈకార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు షేక్ రఫీ జె సి యస్ కో ఆర్డినేటర్ ముప్పవరపు కిషోర్ రాష్ట్ర నాయకులు గణేషం గంగిరెడ్డి జిల్లా నాయకులు డిసిహెచ్ మాలకొండయ్య రేణమాల అయ్యన్న సచివాలయం కన్వీనర్లు షేక్ షాహుల్ హమీద్, సయ్యద్ నషీర్, తలపనేని గోపి, సయ్యద్ నయీం బాషా, పి.వెంకట రమణయ్య, తలారి ప్రసన్న కుమారి, షేక్ రహీం, కందగడ్ల వెంకటేశ్వర్లు ,షేక్ హారూన్ ,రేణమాల మహేష్, జంగిలి యేసోబు, ఉచ్చులూరి రవీంద్ర, తొడల ఆదాము, పల్నాటి చెన్నయ్య , మొగల్ ఖాలేషా బేగ్, షేక్ అన్వర్ బాషా, సయ్యద్ అబ్దుల్ రజాక్, షేక్ జానీ బాషా, షేక్ గౌస్, షేక్ మతీనా,ఈశ్వరమ్మ, కామాక్షి నాయుడు, దేవరకొండ ఆదిలక్ష్మి, ధరణీ, రేఖ, లక్ష్మి కాంతం,సరళ, మస్తానమ్మ, శ్రీరామ కుమార్ స్వామి ఆలూరి సుందర రావు తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు, మహిళలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఘన స్వాగతం పలుకుతూ పూల వర్షం కురిపిస్తూ బాణాసంచా కాల్చి ఘనస్వాగతం పలికారు.

జగనన్న ప్రభుత్వంతోనే రాష్ట్రానికి భవిష్యత్తు : ఎమ్మెల్యే మేకపాటి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు :ఐదేళ్ల జగనన్న పాలనలో రాష్ట్రం ఎంతో సుభిక్షంగా ఉందని, ప్రజలందరికి సంక్షేమం, అభివృద్ధి సమపాళ్లలో అందిస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రతి ఒక్కరిని ఆర్థికాభివృద్ధి దిశగా ప్రోత్సహించారని, జగనన్న ప్రభుత్వంలోనే రాష్ట్రానికి భవిష్యత్తు ఉంటుందని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి పేర్కొన్నారు.గురువారం మర్రి పాడు మండలం చిన్నమాచనూరు పంచాయతీ పరిధిలోని కదిరి నేనిపల్లి, నెర్ధనంపాడు, పోలిరెడ్డిపల్లి, చిన్నమాచనూరు గ్రామాల్లో ఎమ్మెల్యే మేకపాటి విజయీభవయాత్రను నిర్వహించారు. గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే మేకపాటికి ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, ప్రజలు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ అన్ని వర్గాలకు సంక్షేమాన్ని అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు కొనసాగాలంటే రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా జగనన్న ఎంతో అవసరమన్నారు. గత ప్రభుత్వాల హయాంలో దశాబ్దాల తరబడి అభివృద్ధికి నోచుకోని గ్రామాలు నేడు జగనన్న పాలనలో ఎన్నడూ ఊహించని విధంగా అభివృద్ధి జరిగిందన్నారు.నాడు నేడు పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలలను కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా మార్చి ఉత్తమ బోధనతో విద్యార్థుల భవిష్యత్తుకు బంగారుబాట వేశారన్నారని అన్నారు. పంచాయతీ పరిధిలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి డీబీటీ, నాన్ డీబీటీ రూపంలో 4875 మంది లబ్దిదారులకు రూ.18.79 కోట్లు అందచేయడం జరిగిందని వివరించారు.జగనన్న లే అవుట్ ద్వారా 39 మంది ఇంటి స్థలాలు మంజూరు చేయడం జరిగిందని, స్వంత స్థలం కలిగిన వారికి 11 మంది మంజూరు చేశామని అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీవాణి ట్రస్టు ద్వారా 2 దేవాలయాల నిర్మాణాలకు రూ.20 లక్షలు అందచేయడం జరిగిందని అన్నారు.గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా 8 అభివృద్ధి పనులకు రూ.40లక్షలు అందచేశామని అన్నారు. 236 మంది రైతులకు 403 ఎకరాల్లో రైతుల సమస్యలు పరిష్కరించినట్లు తెలిపారు. రానున్న రోజుల్లో ఈ పంచాయతీల్లోని గ్రామాలకు ఐదు ఆర్ఓ ప్లాంట్లు కోరి ఉన్నారని, వాటిని తప్పక ఏర్పాటు చేస్తామని వివరించారు.గ్రామాలలో అవసరమైన సిమెంట్ రోడ్లు, గ్రావెల్ రోడ్లు, సైడు కాలువల నిర్మాణాలతో పాటు శ్మశానవాటికల మౌళిక సదుపాయాల కల్పన తదితర పనులన్నింటిని పూర్తి చేస్తామని అన్నారు. నెర్ధనంపాడు, పోలిరెడ్డిపాడు చెరువులకు కాలువ నిర్మాణంతో కదిరినేనిపల్లి చెరువుకు హైలెవల్ కాలువ ద్వారా నీటి సరఫరా అన్నింటిని మా బాధ్యతగా తీసుకుని పూర్తి చేస్తామని హామి ఇస్తున్నామని అన్నారు.మర్రిపాడు మెట్ట ప్రాంత అభివృద్ధికి మేకపాటి కుటుంబం ఎంతో చేసిందని, విద్యాభివృద్ధి కోసం స్వంతస్థలాలను అందచేశామని, కృష్ణాపురంలోఏర్పాటు చేసిన నవోదయ విద్యాలయం నుంచి 200 మంది కలెక్టర్లు, ఉన్నతస్థాయి ఉద్యోగాలు పొందిన వారున్నారు.హైలెవల్ కెనాల్ ఏర్పాటుకు మేకపాటి కుటుంబం ఎంత శ్రమించిందో మీ అందరికి తెలుసునని, తప్పకుండా రానున్న ఎన్నికల్లో పూర్తి చేస్తామని వివరించారు.రెండు నెలల్లో ఎన్నికలు రానున్నాయని, మీ భవిష్యత్తును ఎవరి చేతుల్లో పెడతారో ప్రజలే నిర్ణయించుకోవాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. జగనన్న ప్రభుత్వంలో ప్రతి ఒక్కరూ అభివృద్ధిలోకి వచ్చారని, విద్యా వ్యవస్థలో సంస్కరణలకు రూ.లక్ష కోట్లు ఖర్చు చేసిన ఘనత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిదేనన్నారు. ప్రతి గ్రామంలో అభివృద్ధి జరిగిందని, ఇలాగే సంక్షేమం, అభివృద్ధి కొనసాగేందుక ప్రతి ఒక్కరూ రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.అధికారం కోసం ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడు పొత్తులు పెట్టుకుని మీ ముందుకు వస్తున్నారని, మన జగనన్న ప్రజలతో మాత్రమే పొత్తు పెట్టుకుని సంక్షేమ పాలన సాగిస్తారని, మీ ఇంట్లో సంక్షేమం జరిగితేనే ఓటు వేయాలని అడుగుతున్నామని, ప్రతి ఒక్కరూ జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకునేందుకు సిద్ధంగా ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమం లో సర్పంచ్ కటకం నరసింహ రావు, కన్వీనర్ సుబ్బిరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ మోహన్ రెడ్డి, భీమవరం సొసైటీ అధ్యక్షులు మాధవరెడ్డి, మాజీ కన్వీనర్ శ్రీనివాసులు నాయుడు,స్థానిక వైసీపీ నాయకులు ఒంగోలు శ్రీనివాసులు రెడ్డి,గుంటుపల్లి రమేష్, ఇండేలా శ్రీనివాసులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

మీ ఇంటికి మీ రాజేష్ రెండో రోజు పర్యటన

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ :స్థానిక సుల్తాన్ మోహిద్దీన్ నగర్ లో గురువారం సాయంత్రం మీ ఇంటికి మీ రాజేష్ కార్యక్రమంలో పాల్గొన్న నెల్లూరు జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ ఉపాధ్యక్షుడు ఇంటూరి రాజేష్ ఈ సందర్భంగా ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించి స్థానికులతో మమేకమయ్యారు. స్థానిక మహిళలు ఇంటూరి రాజేష్ కి హారతులు ఇచ్చి అపూర్వ నీరాజనాలు పలికారు.

పోలింగ్ కేంద్రాల్లో పక్కాగా ఏర్పాట్లు :జిల్లా ఎన్నికల అధికారి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో పటిష్ట ఏర్పాట్లు చేపడుతున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హరి నారాయణన్ పేర్కొన్నారు. గురువారం నెల్లూరు నగర పరిధిలోని భక్తవత్సల నగర్ లో గల కేఎన్ఆర్ మున్సిపల్ హై స్కూల్, నవాబుపేట బివిఎస్ బాలికల హై స్కూల్, స్టోన్ హౌస్ పేటలోని ఆర్ ఎస్ ఆర్ మున్సిపల్ హైస్కూల్లో పోలింగ్ కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లందరూ ఎటువంటి అసౌకర్యం లేకుండా ప్రశాంతంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పక్కాగా అన్ని ఏర్పాట్లను ముందస్తుగానే చేపడుతున్నట్లు చెప్పారు. ఎక్కువ ఓటర్లు గల పోలింగ్ కేంద్రాలు ఉన్న ప్రదేశంలో ఓటరు సహాయక కేంద్రాన్ని ఏర్పాటుచేసిఓటరుతమఓటుహక్కునుప్రశాంతంగా వినియోగించుకునేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సహాయక కేంద్రం ద్వారా ఓటు ఏ పోలింగ్ కేంద్రంలో ఉందో తెలుసుకుని, ఆ పోలింగ్ కేంద్రానికి సులువుగా వెళ్లి ఓటు వేసుకోవచ్చని కలెక్టర్ చెప్పారు. దీంతో ఓటర్లు ప్రశాంతంగా తమ ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం కలుగుతుందన్నారు. అలాగే పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులపై దృష్టిసారించామని, వేసవికాలం దృష్ట్యా ఎండ, వడగాలుల నుంచి ఓటర్లకు ఇబ్బందులు లేకుండా టెంట్లు ఏర్పాటు చేయడం, తాగునీరు అందుబాటులో ఉంచడం వంటి సౌకర్యాలు కల్పించనున్నట్లు చెప్పారు. ప్రతి కేంద్రంలో వికలాంగుల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా ర్యాంపుల ఏర్పాటు, విద్యుత్ లైట్లు, ఫ్యాన్లుఏర్పాటు చేయాలని సూచించారు. , నెల్లూరు,నెల్లూరు రూరల్ అసెంబ్లీ నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు వికాస్ మర్మత్, మలోల, సెక్టోరల్ అధికారులు పి హరికృష్ణ, రాజేష్ కుమార్, సూపర్వైజర్లు, బూత్ లెవల్ అధికారులు ఉన్నారు

సంపూర్ణ పోషక కేంద్రాలుగా అంగన్వాడీలు : సిడిపిఓ శర్మిష్ఠ

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : అంగన్వాడి కేంద్రాలను సంపూర్ణ పోషక కేంద్రాలుగా కందుకూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ శర్మిష్ట అభివర్ణించారు. మండలంలోని మాచవరం గ్రామ అంగన్వాడీ సెంటర్ 3లో గురువారం జరిగిన పోషణ్ పక్వాడ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. గర్భిణీలు బాలింతలు చిన్నారులకు పౌష్టికాహారం అందించాలన్న లక్ష్యంతో అంగన్వాడీ కేంద్రాలు పనిచేస్తాయని తెలిపారు. చిన్నపిల్లల తల్లులు ప్రతి ఒక్కరు తమ ఆరోగ్యం పట్ల సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని హితబోధ చేశారు. చిరుధాన్యాల వినియోగం ఎంతో మేలు చేకూరుస్తుందని పౌష్టికాహార విలువలు చిరుధాన్యాల్లో హెచ్చుగా ఉంటాయని అన్నారు పిల్లలకు చిన్నతనం నుండి మంచి పౌష్టికాహారం అందిస్తే ఎత్తుకు తగ్గ బరువు తో ఆరోగ్యంగా ఉంటారని సూచించారు.చిరుధాన్యాల వాడకం వలన గర్భిణీ, బాలింతలు, కిశోర బాలికలలో రక్తహీనత సమస్య తొలగిపోతుందని అన్నారు. ఈ కార్య క్రమంలో అంగన్వాడీ కేంద్రాల సూపర్వైజర్ ప్రభావతి,మహిళా పోలీసు, గర్భిణీలు, బాలింతలు ,కార్యకర్తలు సిబ్బంది పాల్గొన్నారు.

గరిమెన పెంటలో పోషణ పక్వాడ్ - సిడిపిఓ

విశాలాంధ్ర -రాపూరు : రాపూరు ఐసిడి ఎస్ ప్రాజెక్టు రాపూరు పరిధిలోనిఅం గన్వాడి కెంద్రాలలో జరుగుతున్న పోషణ పక్వాడ్, కార్యక్రమంలో గోనుపల్లి సెక్టార్ పరిధిలో నేటి గెరిమెన పెంట గ్రామంలోని అం గన్వాడీ కేంద్రంలో సిడిపిఓ సునంద పర్యక్షణలో గోనుపల్లి సేక్టర్ అంగ న్వాడీ సూపర్ వైజర్ రాజ్యాలక్ష్మి అద్వార్యంలో తల్లులకు, గర్భవతులకు,బాలింతలకు అవగాహన కార్య క్రమంలో 0-6 వయస్సు పిల్లలుతల్లు లందరికి పిల్లలు బరు వులు గ్రేడ్ గురించి తెలియపరిచి బరువుతక్కువున్న పిల్లలకు ఇవ్వవలసిన పోషణ గురించి తల్లులకు తెలియ పరచి ఎక్కడ కూడా మాతృమరణాలు శిశు మరణాలు జరగకుండా చూడ వలేనని తెలియజేసి చిరుధాన్యాల అందరు ఉపగించవలేని 1000 రోజులుసంరక్షణ గురించి తెలిపామని సూపర్ వైజర్ రాజ్యలక్ష్మి తెలియ జేసారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, తల్లులు పాల్గొన్నారు.

తెలుగుదేశాన్ని ఆదరించండి-ఇంటూరి సౌజన్య

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : ఇంటూరి నాగేశ్వరరావు మా అందరి మనిషి. టిడిపి కార్యకర్తలకే కాదు, పేద మధ్యతరగతి ప్రజలకు ఎప్పటినుంచో అండగా ఉన్నారు. కష్టాల్లో ఉన్న ఎంతోమందిని ఆదుకోవడానికి ఆర్థిక సహాయాలు కూడా అందించిన మంచి మనసున్న మనిషి. అలాంటి వ్యక్తి ఎన్నికల్లో నిలబడితే, వేరే ఆలోచన ఎలా చేస్తాం. తప్పకుండా ఆయనకే ఓటు వేసి గెలిపించుకుంటాం. ఒక్కొక్కరం మరి కొంతమందికి చెప్పి సైకిల్ గుర్తుకు ఓట్లు వేయిస్తాం. ఈసారి మా ఫుల్ సపోర్టు తెలుగుదేశం పార్టీకే.... అంటూ కందుకూరు పట్టణంలోని 21వ వార్డు ప్రజలు తమ నిర్ణయాన్ని బహిరంగంగా ప్రకటించారు. కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం-జనసేన-బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి లిఇంటూరి నాగేశ్వరరావుని గెలిపించాలంటూ ఆయన సతీమణి సౌజన్య ఈరోజు సాయంత్రం గవర్నమెంట్ హాస్పిటల్ వెనుక వైపు ప్రాంతంలో ఇంటింటి ప్రచారం చేపట్టారు. పెద్ద సంఖ్యలో మహిళలు, వార్డు నాయకులు సౌజన్య గారికి తోడుగా కార్యక్రమంలో పాల్గొని భవిష్యత్తుకు గ్యారెంటీ కరపత్రాలు పంచారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు పాకల మల్లికార్జున, పట్టణ మహిళా కమిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ముచ్చు లక్ష్మీరాజ్యం, కల్లూరి శైలజ, పట్టణ మహిళా కమిటీ సభ్యులు, వార్డు మహిళలు నాదెండ్ల మమత, రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి చిలకపాటి మధుబాబు, సంగా పాండురంగారావు, నాదెండ్ల మధు, అద్దంకి సుబ్బారావు, పతకమూరి వరప్రసాద్, ముక్కాల మహేష్, మాచవరం ఓంకారం, నాదెండ్ల శ్రీను, రంగస్వామి, పల్లెపు వెంకటేష్, గుమ్మ శివ, స్వర్ణ తిరుమలరావు, ఇంకా పలువురు నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ డౌన్ సిండ్రోమ్ దినోత్సవం

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : ప్రపంచ డౌన్ సిండ్రోమ్ దినం సందర్భంగా సక్షమ్ ఆధ్వర్యంలో కందుకూరు స్వర్ణ స్వయంకృషి మానసిక దివ్యాంగుల పాఠశాలలో గురువారం అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హరిణి ప్రజా వైద్యశాల డాక్టర్ తన్నీరు మల్లికార్జున, ఆలిండియా వాసవి సత్ర సముదాయాల మీడియా చైర్మన్ చక్కా వెంకట కేశవ రావు, భారతదేశ యువ సేవా సమితి నిర్వాహకులు పొడపాటి చక్రి,వాసవి క్లబ్ ప్రతినిధి గుర్రం అల్లురయ్య (వాసవి సేవా దళ్) ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. సక్షమ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చన్నా వెంకట రామాంజనేయులు,డాక్టర్ తన్నీరు,మల్లికార్జున,చక్కా కేశవ,పొడపాటి చక్రి మాట్లాడుతూ డౌన్ సిండ్రోమ్ తో జన్మించిన వారిలో సాధారణ తెలివితేటలు ఉంటాయన్నారు.మాట్లాడుతూ దివ్యాంగుల సేవ మనందరి సామాజిక బాధ్యత అన్నారు. విద్యార్థులకు జ్ఞాపికలు బహుకరించారు.

గ్రామాలలో గొంతు తడవని సురక్షిత తాగునీరు!

- జల్ జీవన్ లక్ష్యం నెరవేరేనా?

విశాలాంధ్ర- కొండాపురం: గ్రామీణ ప్రాంతాలలోని ప్రతి ఇంటికి తగినంత సురక్షిత తాగునీరు అందించాలనే ఉద్దేశంతో కేంద్రంలోని తాగునీరు మరియు పారిశుధ్య జలశక్తి మంత్రిత్వ శాఖ జల్ జీవన్ మిషన్ కార్యక్రమాన్ని ప్రారంభించింది. నేషనల్ జల్ జీవన్ మిషన్లో భాగంగా 2019 ఆగస్టు 15న కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని తీసుకువచ్చింది. 2024 నాటికి ఫంక్షనల్ గృహ టాప్ కనెక్షన్ల ద్వారా ప్రతి గ్రామీణ కుటుంబానికి రోజుకు 55 లీటర్ల సురక్షిత తాగునీటిని సరఫరా చేయాలనేది జల్ జీవన్ మిషన్ ముఖ్య ఉద్దేశం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమాన పరిమాణంలో ఈ పథకం కింద నిధులు వెచ్చించాల్సి ఉంటుంది. దేశవ్యాప్తంగా గల 19 కోట్ల గ్రామీణ గృహాలలో నేటికి 12 కోట్ల గృహాలకు అనగా 63 శాతం గృహాలకే కుళాయి కనెక్షన్ ద్వారా సురక్షిత తాగునీరు సరఫరా చేయబడుతుంది. మెట్ట ప్రాంతమైన ఉదయగిరి నియోజకవర్గంలో కొండాపురం మండలం అత్యంత వెనకబడి ఉంది. ఈ మండల పరిధిలో 19 గ్రామ పంచాయితీలు ఉన్నాయి. ఈ పంచాయతీల పరిధిలో సుమారు పదివేల కుటుంబాలలో 40 వేలకు పైగా జనాభా ఉన్నారు. ఈ మండలంలోని అనేక గ్రామాలలో భూగర్భజలంలో ఫ్లోరిన్ ప్రభావం అధికంగా ఉంది. ఇప్పటికీ అనేక గ్రామాల ప్రజలు అధిక ఫ్లోరిన్ కలిగిన నీటిని తాగాల్సి వస్తుంది. కొంతమంది వాటర్ ప్లాంట్ల నుండి మంచినీటిని కొని తాగుతున్నారు. వ్యాపారస్తులు, సంపన్నులైతే పక్క మండలాల నుంచి తాగునీటిని తెప్పించుకుని తాగుతున్నారు. ఉద్యోగస్తులయితే ఇక్కడ నివాసం ఉండడానికి భయపడుతున్నారు. జల్ జీవన్ మిషన్ పథకం సక్రమంగా అమలు జరిగితే మండల ప్రజానీకానికి సురక్షిత తాగునీటి కష్టాలు తీరుతాయి. మండలంలో జల్ జీవన్ మిషన్ కింద రూ. 4.82 కోట్ల నిధులతో 26 తాగునీటి పథకాలు మంజూరయ్యాయి. జిల్లావ్యాప్తంగా జల్ జీవన్ మిషన్ పనులు ముమ్మరంగా జరుగుతున్నా కొండాపురం మండలంలో మాత్రం నత్తనడకన సాగుతున్నాయి. మండలంలోని కొండాపురం, వెలిగండ్ల చింతల దేవి, తూర్పు ఎర్రబల్లి ,గరిమినపెంట , కొమ్మి పంచాయితీలలో ప్రజలు తాగునీటి సమస్యను ఎదుర్కొంటున్నారు. మండలంలో ఇప్పటివరకు ప్రారంభమైన 15 పథకాల్లో కొన్ని శంకుస్థాపనలతోనే నిలిచిపోయాయి. కొన్ని వివిధ దశల్లో నిలిచిపోయి ఉన్నాయి. కొన్నింటి ద్వారా అరకొర సేవలు మాత్రమే అందుతున్నాయి. ఈ పథకం కింద పనులు దక్కించుకున్న గుత్తేదారులు పనులు చేసేందుకు ముందుకు రావడం లేదు. అధికారులు అటువంటి చోట్ల రీ టెండర్లు పిలిచి పనులు ప్రారంభించి గ్రామాలలో తాగునీటి సమస్యను తీర్చాలని ప్రజలు కోరుకుంటున్నారు.

85 ఏళ్లు దాటితే పోస్టల్ బ్యాలెట్ -తాసిల్దార్ నరసింహారావు

విశాలాంధ్ర-అనంతసాగరం : కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు 85 సంవత్సరాలు దాటిన వృద్ధులు, వికలాంగులకు ఇంటి వద్దకే ఎన్నికల అధికారులు వచ్చి వారిచేత ఓటు వేసుకునేందుకు అవకాశం కల్పించినట్లు అనంతసాగరం మండలం తాసిల్దార్ నరసింహారావు పేర్కొన్నారు. మండల కేంద్రమైన అనంతసాగరంలోని రెవెన్యూ కార్యాలయంలో గురువారం బూత్ లెవెల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని 85 సంవత్సరాలు దాటిన, వికలాంగులను గుర్తించాలని బూతు లెవల్ అధికారులను సూచించారు. ఓటర్ల జాబితాలో పేర్లు చేర్చుకోవడానికి, ఒక చోట నుంచి మరోచోటకి ఓటు బదిలీ చేసే అవకాశం ఉందన్నారు. ఓటర్ నమోదుకు ఏప్రిల్ 10వ తేదీ లోపల దరఖాస్తు చేసుకునేలా గ్రామాలలో బూత్ లెవెల్ అధికారులు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ గిరీష్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కొలనుకుదురులో వైసిపి ఇంటింటా ప్రచారం

విశాలాంధ్ర -మనుబోలు : మనుబోలు మండలంలోని కొలనుకుదురు గ్రామంలో సర్వేపల్లి నియోజకవర్గం వైసిపి అభ్యర్థి కాకాని గోవర్ధన్ రెడ్డికి మద్దతుగా ఆ గ్రామానికి చెందిన వైసిపి నాయకులు కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి ప్రచారం చేశారు. మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి చేపట్టిన అభివృద్ధి పనులతో పాటు జగన్ ప్రభుత్వం ప్రజలకు అందించిన సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు వివరిస్తూ ఎందుకు జగన్ కు, కాకానికి మద్దతు ఇవ్వాలని ఓటర్లకు వివరించి కాకాని గెలుపు కోసం అందరూ కృషి చేయాలని ఓటర్లను అభ్యర్థించారు. కాకాని గెలుపు సర్వేపల్లి నియోజక వర్గానికి మలుపు మరోసారి విజయం సాధించి వస్తే మన గ్రామం మరింత అభివృద్ధి చెందే అవకాశాలు ఉన్నాయని, ఎల్లప్పుడూ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి అందరికీ అందుబాటులో ఉంటారని వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కండే రమణయ్య పరామర్శించిన కురుగొండ్ల

విశాలాంధ్ర -రాపూరు : రాపూరు మాజీ ఎఎంసి ఛైర్మన్ ఇటీవల బైక్ ప్రమాదంలో గాయపడి రాపూరు మండలం గోనుపల్లిగ్రామంలోని వారి నివాసంల చికిత్స పోందుతు విశ్రాంతి తీసుకొంటున్న మాజీ ఎఎంసి చెర్మన్ కండే రమణయ్యను పరామర్శించిన వేంకటగిరి నియేజకవర్గ మాజీ ఎంఎల్ఏ, నియేజక వర్గ ఇంచార్జీ కురుగొండ్ల రాణకృష్ణ పరామర్శించి, ఆరోగ్య విషయాలు తెలుసున్నారు.

బుర్రను కలిసిన వైసీపీ నాయకులు

విశాలాంధ్ర-లింగసముద్రం: స్థానిక వైసీపీ కార్యాలయంలో కందుకూరు వైసీపీ అభ్యర్థి బుర్ర మధుసూదన్ యాదవ్ నుమండల వైసీపీ నాయకులు గురువారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మధుసూదన్ గెలుపే మా బాధ్యతని నిరంతరం భారీ ఆదిత్య లభించేందుకు నిరంతరం ముందుకు సాగుతామని స్పష్టంగా పేర్కొన్నారు.

ఆదర్శ పాఠశాలల్లో ప్రవేశాలకు ఆహ్వానం

- 6 వ తరగతిలో ప్రవేశాలు - ఏప్రిల్ 21న ప్రవేశ పరీక్ష

విశాలాంధ్ర-కొండాపురం: రాష్ట్రంలోని 164 మోడల్ స్కూల్స్-ఆదర్శ పాఠశాలల్లో 2023-24 విద్యా సంవత్సరానికి 6వ తరగతిలో ప్రవేశాల కొరకు నోటిఫికేషన్ విడుదలైంది. ఇందుకు సంబంధించి ఏప్రిల్ 21న ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నారు. ఉదయం 10 గంటల నుంచి 12 వరకు ఈ పరీక్ష నిర్వహిస్తారు. ప్రవేశ పరీక్ష 5వ తరగతి స్థాయిలో తెలుగు, ఇంగ్లీష్ మీడియంలో నిర్వహించబడును. ఈ ఆదర్శ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమంలోనే బోధన ఉంటుంది. ఈ పాఠశాలలో విద్యనభ్యసించుటకు ఎటువంటి ఫీజులు వసూలు చేయబడవు. ఈ పాఠశాలల్లో ప్రవేశాలకు సంబంధించి అర్హతలను, ఇతర వివరాలను ప్రిన్సిపాల్ వివరించారు. ఓసి, బీసీ విద్యార్థులు సెప్టెంబర్ 1, 2021, ఆగస్టు 31, 2013 మధ్య జన్మించి ఉండాలి. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు సెప్టెంబర్ 1, 2009 మరియు ఆగస్టు 31, 2013 మధ్య జన్మించిన వారై ఉండాలి. సంబంధిత జిల్లాలలో ప్రభుత్వ లేదా ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో గడిచిన రెండు విద్యాసంవత్సరాలలో 4, 5 తరగతులు చదివి ఉండాలి. ఐదవ తరగతి ప్రమోషన్ పొంది ఉండాలి. దరఖాస్తు చేయడానికి ముందుగా వివరాలతో కూడిన సమాచార పత్రం కోసం ఏపీఎంఎస్ వెబ్సైట్ పరిశీలించాలి. అభ్యర్థులు అర్హత పరిశీలించి సంతృప్తి చెందిన తర్వాత మే 9 నుంచి 25 లోపల నెట్ బ్యాంకింగ్, క్రెడిట్, డెబిట్ కారులను ఉపయోగించి పేమెంట్ గేట్ వే ద్వారా పరీక్ష రుసుము చెల్లించిన తరువాత వారికి ఒక ఒరిజినల్ నెంబర్ కేటాయించబడును. ఆ నెంబర్ ఆధారంగా ఏదైనా ఇంటర్నెట్ కేంద్రంలో దరఖాస్తు చేసుకోవచ్చును. పరీక్ష రుసుము ఓసి, బీసీ అభ్యర్థులకు రూ. 150, ఎస్సీ మరియు ఎస్టీ అభ్యర్థులకు రూ.75. 6వ తరగతి ప్రవేశమునకు ప్రవేశ పరీక్షలో ఓసి మరియు బీసీ విద్యార్థులు 35 మార్కులు, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు కనీసం 30 మార్కులు పొందాలి. ప్రవేశములు ప్రతిభ మరియు రిజర్వేషన్ల ఆధారంగా ఇవ్వబడును. ప్రవేశపరీక్ష ప్రశ్నాపత్రము ఆబ్జెక్టివ్ విధానంలో ఉంటుంది. ఇతర వివరాలకు ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాళ్లను సంప్రదించాలి. ప్రతిభ కనబరిచిన విద్యార్థులు నుంచి కౌన్సిలింగ్ నిర్వహిస్తారు. జూన్ 12నుంచి తరగతులు ప్రారంభమవుతాయి.

శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో ప్రత్యేక అభిషేకాలు పూజలు

విశాలాంధ్ర -మనుబోలు : మనుబోలు గ్రామంలోని శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో గురువారం సందర్భంగా ప్రత్యేక అభిషేకాలు పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం అన్న ప్రసాద సమర్పణ కార్యక్రమం చేశారు. అర్చకులు శ్రీనివాసులు పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమాలకు ఉభయ దాతలుగా మనుబోలు గ్రామానికి చెందిన కేతిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, సాయిశాంతి దంపతులు వీరి కుటుంబ సభ్యులు వ్యవహరించారు. ఈ పూజలలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

వేమిరెడ్డి దంపతులను గెలిపించుకుంటాం

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : టీడీపీ కోవూరుఎమ్మెల్యే అభ్యర్థి ప్రశాంతి రెడ్డికి భరోసా ఇచ్చిఈ ఎన్నికల్లో కోవూరుఎమ్మెల్యేగా వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిని తప్పకుండా గెలిపించు కుంటామని కోవూరు నియోజకవర్గం కొత్తూరు హరిజనవాడ, సిరిసాపల వాసులు స్పష్టం చేశారు. టీడీపీ నాయకులు దండిసతీష్ ఆధ్వ ర్యంలో గురువారం నెల్లూరులోనివిపిఆర్ నివాసానికిచేరుకున్న వారు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల్లో వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి తప్పకుండా గెలు స్తారని అన్నారు. పదిమంది మంచి కోరేవారు వేమిరెడ్డి ప్రశాం తిరెడ్డి అని, అలాంటి వారు గెలిస్తేనే పేద ప్రజలకు న్యాయం జరుగుందని స్పష్టం చేశారు.ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఎమ్మెల్యేగా ప్రశాంతి రెడ్డిగెలుపుకోసంశాయశక్తులా కష్టపడి పనిచేస్తామనిస్పష్టంచేశారు.ఈ కార్యక్రమంలో ఖాదర్ బాషా, సుధాకర్, గుల్జర్, షబ్బీర్, సాయి తదితరులు పాల్గొన్నారు.

పోతుల రామారావుతో ఇంటూరి నాగేశ్వరరావు భేటి

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ :మాజీ శాసన సభ్యులు పోతుల రామారావును కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం-జనసేన-బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఒంగోలు సమీపంలోని చెరువు కొమ్ముపాలెం వద్ద గల గ్రానైట్ ఫ్యాక్టరీ ఆవరణలో రామారావును కలిసి మద్దతు కోరారు. అందుకు సానుకూలంగా స్పందించిన రామారావు ఎన్నికల విషయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు చెప్పడంతో పాటు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈనెల 24వ తేదీన వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కందుకూరు వస్తున్న సందర్భంగా ఆరోజు జరిగే పార్టీ ఆత్మీయ సమావేశానికి హాజరు కావాలని రామారావును నాగేశ్వరరావు ఆహ్వానించారు.

లబ్ధిదారుల ఇంటివద్దకే సరుకులు పంపిణి

విశాలాంధ్ర-అనంత సాగరం : మండల కేంద్రమైన అనంతసాగరంలో గురువారం డీలర్లతో తాసిల్దార్ నరసింహారావు సమావేశం నిర్వహించారు. మండలంలోని తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు ఇంటి వద్దకే సరుకులు అందించాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ ఎన్నికల నేపథ్యంలో డీలర్లు సమయ పాలన పాటించాలని లబ్ధిదారులకు ఒకటవ తేదీ నుంచి 16వ తేదీ లోపల సరుకులు అందజేయాలని,విధులపై నిర్లక్ష్యం చేరినవారిపై కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ గిరీష్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

నక్కల శీను మృతికి ఘన నివాళి

మహేందర్ రెడ్డి, బుర్ర మధుసూదన్ యాదవ్ హాజరు

విశాలాంధ్ర- గుడ్లూరు :మండలం లోని చేవూరు ఎంపీటీసీ, మాజీ సర్పంచ్, రామాయపట్నం పోర్టు, సలహామండలి సభ్యులునక్కల శ్రీను ,నిన్న రాత్రి చెన్నై లో,చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు పార్ధివ దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ వారి కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు మనోధైర్యం ఇవ్వాలని దేవుడు ని పార్ధించారు. ఈ కార్యక్రమం లో నెల్లూరు పార్లమెంట్ సభ్యులు బీద మస్తాన్ రావు స్ధానికశాసనసభ్యులు మానుగుంట మహీదర్ రెడ్డి, కందుకూరు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్, వైస్సార్సీపీ నాయుకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అడవుల సంరక్షణ కోసం కృషి చేయాలి- సిఓఓ రాజన్ బాబు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : అడవుల సంరక్షణకోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలని అదాని కృష్ణపట్నం పోర్టు సిఓఓ రాజన్ బాబు పేర్కొన్నారు. గురువారం అంతర్జాతీయ అడవుల దినోత్సవం సందర్భంగా ఆదాని కృష్ణపట్నం పోర్టులో మొక్కలునాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అడవుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. కృష్ణపట్నం పోర్టు గ్రీన్ పోర్టుగా రూపుదిద్దికొనేందుకు మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఉధృతంగా చేపడుతున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్క ఉద్యోగి, కార్మికుడు, ఒక మొక్కను తప్పనిసరిగా నాటి వాటిని సంరక్షించాల్సిన బాధ్యత తీసుకోవాలనిఆయనతెలిపారు.అదాని కృష్ణపట్నం పోర్ట్‌లో పర్యావరణ పరిరక్షణతో పాటు భద్రతకుపెద్ద పీటవేస్తున్నామన్నారు. చెట్లను నరికి వేయడంవలన పర్యావరణంతో పాటు వాతావరణలో మార్పులుకలగడంతోమానవమనుగడే ప్రశ్నార్థకంగా మారుతుందని అందుకోసం అడవుల సంరక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు పోర్టులో ఇప్పటికే 16 వేల మొక్కలు నాటినట్టు తెలిపారు. ఈ ఒక్కరోజు 4,000 మొక్కలునాటడం జరిగిందన్నారు అంతర్జాతీయ అడవుల దినోత్సవం పురస్కరించుకొని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షిస్తామని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు .

ఈ కార్యక్రమంలో అడ్మిన్ హెడ్ గణేష్ శర్మ, ఈహెచ్ఎస్ హెడ్ వేణుగోపాల్ రెడ్డి, వివిధ విభాగాలు హెచ్ఓడీలు, ఉద్యోగులు కార్మికులు పాల్గొన్నారు.

మీడియా సెంటర్, కంట్రోల్ సెంటర్ ను పరిశీలించిన కలెక్టర్

విశాలాంధ్ర- నెల్లూరు టౌన్ : సార్వత్రిక ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఏర్పాటు చేసిన మీడియా సెంటర్, కమాండ్ కంట్రోల్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ హరి నారాయణన్ పరిశీలించారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్ ప్రాంగణంలోని డి ఆర్ డి ఏ కార్యాలయం మిద్దె పైన ఏర్పాటు చేసిన మీడియా సెంటర్ ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా సమాచార శాఖ డిప్యూటీ డైరెక్టర్ సదారావు, ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ కిషోర్ ను పలు వివరాలు అడిగి తెలుసుకుని తగిన ఆదేశాలు జారీ చేశారు. మీడియా సెంటర్లో ఎటువంటి సాంకేతిక ఇబ్బందులు లేకుండా ఎలక్ట్రానిక్ మీడియా ఛానళ్లు 24లి7 పనిచేసేలా చర్యలు చేపట్టాలన్నారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థులపై వస్తున్న అడ్వర్టైజ్మెంట్లను ఎప్పటికప్పుడు రిజిస్టర్లో నమోదు చేయాలని సూచించారు. అనంతరం నెల్లూరు నగరపాలక సంస్థలో ఏర్పాటుచేసిన కమాండ్ కంట్రోల్ సెంటర్ ను కలెక్టర్ పరిశీలించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్లో సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ ఎన్నికల విధులు నిర్వహించేలా చర్యలు చేపట్టాలని నగర కమిషనర్ వికాస్ మర్మత్ కు సూచించారు.

నేడు విజయసాయిరెడ్డితో వైసీపీ నేతల ఆత్మీయ సమావేశం

మండల కన్వీనర్ పాలవల్లి మాలకొండ రెడ్డి వెల్లడి

విశాలాంధ్ర- జలదంకి : నేడు జలదంకి మండలంలో విజయసాయి రెడ్డి,బీదా మస్తాన్ రావు,మేకపాటి రాజగోపాల్‌రెడ్డిల పర్యటనను విజయవంతం చేయాలని వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ పాలవల్లి మాలకొండారెడ్డి పార్టీ నాయకులకు,కార్యకర్తలకు, అభిమానులకు పిలుపు నిచ్చారు. గురువారం మండల కేంద్రమైన జలదంకి లోని పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం 9 గంటలకు జమ్మలపాలేం లోని ఎస్ వి కళ్యాణమండపం లో పార్టీ నాయకులతో ఆత్మీయ సమావేశం జరుగుతుందని,అనంతరం జమ్మలపాలెం నుంచి బైక్ రాలీ బ్రాహ్మణక్రాక వరకూ నిర్వహిస్తామని, బ్రాహ్మణక్రాక లో బహిరంగ సభ నిర్వహిస్తామని తెలిపారు. ఉదయగిరి ఎమ్మెల్యేగా మేకపాటి రాజగోపాల్ రెడ్డిని గెలిపించుకుంటామని స్పష్టం చేశారు.జలదంకి మండలంలోని రైతన్నలకు పంటలు పండాయి అన్నారు. ఐతే ఇటీవల వరికుంటపాడు మండలంలో ఉదయగిరి టీడీపీ అభ్యర్థి కాకర్ల సురేష్ జలదంకి మండలంలో పంటలు ఎండిపోతున్నాయన్నారనే విషయం తమ దృష్టికి వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో, సొసైటీ చైర్మన్ కేతిరెడ్డి రవీంద్రారెడ్డి, జిల్లా పార్టీ ప్రచార కార్యదర్శి ఇస్కా మదన్మోహన్ రెడ్డి, జడ్పిటిసి మెదర మెట్ల శివ లీలమ్మ ,సచివాలయాల కన్వీనర్ తిప్పారెడ్డి ఇందిరమ్మ, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ఒంగోలు రాఘవేంద్ర, గోపన్న పాలెం సర్పంచ్ గండు వెంకారెడ్డి, సురే శేషారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వాలంటీర్లు రాజకీయాలుచేస్తే జైలుకెళ్లడం ఖాయం :మాతంగి కృష్ణ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : వాలంటీరు గ్రామాలలో రాజకీయాలు చేస్తే జైలు పాలవుతారని టిడిపి రాష్ట్ర ఎస్సీసెల్ అధికారప్రతినిధి మాతంగి కృష్ణ పేర్కొన్నారు. అధికార పార్టీ మీటింగ్‌లకు, అంగన్‌వాడీ వర్కర్లను ఆశావర్కర్లను, మీటింగ్ లకు తీసుకొని వెళ్ళేందుకువాలంటీర్లనుఉపయోగించుకుంటున్నారని అన్నారు.ఎలక్షన్ కమీషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి, ఎలక్షన్ కమీషనర్ అందరు కూడా వాలంటీర్లను ఎన్నికలకు దూరంగా ఉండాలని తెలియచేసారు. ఎన్నికల నిర్వహణలో ఎలాంటి బాధ్యతలు వాలంటీర్లకు అప్పచెప్పవద్దని తెలిపారు.మీటింగ్‌లు పెట్టి రాజకీయ అవతారాలు వాలంటీర్లు ఎత్తుతున్నారని అన్నారు.ప్రజలను వాలంటీర్లు బెదిరిస్తేమాత్రం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో కేసులు పెట్టిస్తామనితెలిపారు.ఎన్నికల సందర్భంగా నమోదుఅయిన కేసులు ప్రతిఎన్నికల్లో ఇబ్బందుల పాలవ్వాల్సి వస్తుందనిఅన్నారు.కాబట్టి వాలంటీర్లు రాజకీయాలజోలికి పోకుండా ఓటర్లని బెదిరించకుండా ఉండాలని తెలిపారు. సంక్షేమ పథకాలు రావు అని బెదిరిస్తే కేసులునమోదుఅవుతాయనితెలిపారు.వాలంటీర్ల భవష్యత్తు సర్వనాశనం అవుతుందని తెలిపారు.వాలంటీర్లు 5వేల రూపాయిల కోసం చేస్తున్న ఉద్యోగాలు శాశ్వత ఉద్యోగాల కోసం ప్రయత్నం చేయాలని కోరారు.

బుల్లితెరపైమాఅన్నయ్య, మార్చి 25న ప్రారంభం

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: ఆసక్తికరమైన మలుపులు,ఆకట్టుకునే కథలతో సాగే సీరియల్స్ను అందిస్తున్న జీ తెలుగు మరో సరికొత్త సీరియల్ను తన అభిమానవీక్షకులకు అందించేందుకు సిద్ధమైంది. అన్నాచెల్లెళ్ల అనుబంధం, కుటుంబ నేపథ్యంలో సాగే ఆసక్తికరమైన కథ, కథనంతో రూపొందుతున్న సరికొత్త సీరియల్ మా అన్నయ్యఈ సీరియల్లో అన్నాచెల్లెళ్ల మధ్యనున్న అనుబంధం, ప్రేమ, బాధ్యతలు, అనురాగాలను కొత్తకోణంలో చూపించనున్నారు. అనూహ్యమైన కథతో రానున్న మా అన్నయ్య' మార్చి 25న సోమవారం నుంచి శనివారం వరకు ప్రతిరోజు సాయంత్రం 6:30 గంటలకుమీజీ తెలుగులోప్రారంభం కానున్నది.ఈ షోగ్రాండ్ లాంచ్ దాని కథాంశం గురించి జీ తెలుగు చీఫ్ కంటెంట్ ఆఫీసర్ అనురాధ గూడూరు మాట్లాడుతూ, జీ తెలుగు ప్రేక్షకులను అల రించేలక్ష్యంతోమర్కొ విలక్షణమైన కథను తీసుకురావడంమాకుసంతోషంగాఉంది. ఆకట్టు కునే కథాంశం, ప్రతిభావంతులైన నటీనటులతో రూపొందుతున్న ఈ కథ మన హృదయానికి చాలా దగ్గరగా ఉంటుంది. అంతేకాకుండా, తెలుగు బుల్లితెరపై తొలిసారిగా ఒక కథానాయకుడి కోణం నుంచి చూడబోతున్న మా అన్నయ్య ప్రేక్షకులను తప్పక అలరిస్తుందనే నమ్ముతుమన్నారు.. ఈ సీరియల్ ప్రారంభం సందర్భంగా మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాతలు మాట్లాడుతూ వెండితెరపైనే కాకుండా బుల్లితెరప్రేక్షకులకూ వినోదం పంచడంలోభాగమవుతున్నందుకుసంతోషంగా ఉంది. ఆకట్టుకునే సీరియల్స్, కార్యక్ర మాలతో విజయవంతంగా కొనసాగుతున్న జీ తెలుగు మా పరిధిని విస్తరించేందుకు ఒక అద్భుతమైన వేదికను అందిస్తోంది. భావోద్వేగభరితమైన కథతో రూపొందుతున్న 'మా అన్నయ్య' సీరియల్ ప్రేక్షకులను అలరించేందుకు ఉత్సాహంగా ఉన్నాం. వెండితెర మాదిరి గానే బుల్లితెరపైనా ప్రేక్షకులు మమ్మల్ని ఆదరించి, ఆశీర్వదిస్తారని ఆశిస్తున్నామన్నారు.

నేడు పెనూశిల లక్ష్మీనరిసింహ స్వామిని దర్శనానికి రానున్న చంద్రబాబు

విశాలాంధ్ర- రాపూరు : తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు శుక్రవారం రాపూరు మండలం లోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోన క్షేత్రం లో వెలసియున్న శ్రీ పెనుశిల లక్ష్మీనర సింహ స్వామిని దర్శించుకోనున్నారని ఆయన రాక సందర్భంగా వేంకట గిరి నియేజక వర్గ మాజీ ఎంఎల్ఏ, వెంకటగిరి నియేజక వర్గ ఇంచార్జీ కురు గొండ్ల రామకృష్ణ ప్రత్యక్ష పర్వే క్షణలో మండల నా యకులతో గురు వారం నుండి ఏర్పాట్లు చెస్తున్నామ ని తెలియజెసారు.ఈ సందర్భంగా కురుగొండ్ల మాట్లాడుతు.శుక్రవారం మధ్యాహ్నం 3 గంటల కు గోనుపల్లి గ్రామంలో హెలికాప్టర్ ల్యాండింగ్ ఏర్పాట్లు చెయడం జరిగిందని, పార్టీ కి అతీతంగా నారాచంద్యబాబు నాయుడు శ్రీ పెనుశిల లక్ష్మీ నరసిం హస్వామిని దర్శించెందుకె వస్తున్నా రని తెలియజెసారు.నాయకులతో కలిసి హెలికాప్టర్ దిగే ప్రదేశాన్ని, పరిశీలించడం జరిగింది.వీరితో పాటు మండల టిడిపి అధ్యక్షులు దందొలు వేంకటేశ్వర రెడ్డి,తిరుపతి తెలుగు దేశం పార్లమెంటే ఉపాధ్యక్షులు కొండ్లపుడి

రాఘవరెడ్డి,రాపూరు పట్టణ అధ్యక్షులు ఏదోటి కోటీశ్వర నాయుడు, నాయకులుపాల్గొన్నారు.